కాంగ్రెస్ నాయకులను గ్రామాల నుంచి బహిష్కరించాలి

రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల నుంచి బహిష్కరించాలి. ఎన్నడూ రైతుల బాధలు పట్టని కాంగ్రెస్ నాయకులు రైతులకు లబ్ధి కల్గించే పథకాలను వద్దనడం సిగ్గు చేటు. ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు చేస్తున్న జిమ్మిక్కులను రైతులు అర్థం చేసుకోవాలి. రైతులను అవమానించే కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో రైతులంతా తగిన బుద్ధి చెప్పాలి.

-పైళ్ల లక్ష్మారెడ్డి, రైతు, పక్కీర్‌గూడ, బొమ్మలరామారం

3 గంటల కరెంట్‌తో 3గుంటలు కూడా తడపలేం

3 గంటల కరెంట్‌తో 3 గుంటలు భూమి కూడా తడవదు. రైతులపై కాంగ్రెసోళ్లు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుండ్రు. రైతులంటే కాంగ్రెసోళ్లకు సులకన అవుతుండి. సాగు గురించి తెలిసినోళ్లు అలా మాట్లాడరు. కాంగ్రెస్ పాలనలో 7 గంటల కరెంటు కూడా సక్రమంగా లేకుండే. సీఎం కేసీఆర్ పాలనలో 24 గంటల విద్యుత్ అందుతున్నది. దాంతో 3 పంటలు సాగు చేస్తున్నాం. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నట్టేట మునిగినట్లే.

-నూతనమంటి గోపాల్, తూర్పుపల్లి, దేవరకొండ రూరల్

రైతులంటే ఎందుకంత కడుపు మంట

రేవంత్ రెడ్డిపై భగ్గుమన్న రైతాంగం

ఉచిత విద్యుత్‌పై అడ్డగోలుగా మాట్లాడ్తవా..?
రైతులను చీకట్లో నెట్టాలని చూస్తున్నవా..?
కాంగ్రెస్ పార్టీనే అంధకారంలో పడేస్తాం..
రైతు వేదికల సమావేశాల్లో నినదించిన కర్షకులు
రేవంత్ వ్యాఖ్యలపై ముక్తకంఠంతో ఖండన
అన్నదాతకు క్షమాపణ చెప్పాలని తీర్మానాలు
పెండ్లిపాకులలో పాల్గొన్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
కట్టంగూర్, చింతలపాలెంలో హాజరైన ఎమ్మెల్యే చిరుమర్తి, శానంపూడి

వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అవసరం లేదు.. 3 గంటలు సరిపోతదన్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేకి రేవంత్‌రెడ్డి అని నినదించారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తే తరమికొడతామని హెచ్చరించారు. బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు రైతు వేదికల్లో జరిగిన రైతు సమావేశాలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన 8 గంటల కరెంటు ఎప్పుడు వచ్చేదో, ఎప్పుడు పోయేదో తెలియని పరిస్థితి ఉండేదని మండిపడ్డారు. నాటు పెట్టిన అరెకరం, ఎకరం కూడా పారేది కాదని గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లుగా వ్యవసాయం పండుగలా సాగుతుండని, అది ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడిలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, వలిగొండ మండలం ప్రొద్దుటూరులో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, కట్టంగూర్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చింతలపాలెంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు.

రైతులంతా ఏకమై కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- కట్టంగూర్ రైతు సమావేశంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జులై 19 : వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలంటున్న కాంగ్రెస్ వ్యాఖ్యలపై గ్రామాల్లో రైతులందరూ చర్చించి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కట్టంగూర్ రైతువేదికలో బుధవారం జరిగిన రైతు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఆత్మహత్యలు చోటు చేసుకున్నాయన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ మూడు పంటలకు నీరు ఇస్తున్న సీఎం కేసీఆర్ కావాలో, మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలో రైతన్నలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతలకు అండగా ఉంటూ తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తుండడాన్ని ఇష్టం లేని రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నాడని విమర్శించారు. పవర్ హాలిడేలతో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. అన్నదాతలను అధోగతి పాలు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తున్నదని, రైతులంతా అప్రమత్తంగా ఉంటూ వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కోట్ల డబ్బులిచ్చి పదవి తెచ్చుకున్న రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేదన్నారు. వ్యవసాయానికి సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుండడాన్ని కాంగ్రెసోళ్లు జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. రైతులను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలోఎంపీపీ జిల్లా ముత్తి లింగయ్య, జడ్పీటీసీ తరాల బలరాములు, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ పాగుల నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ గుండగోని రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండల్, వడ్డె సైదిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, రైతు సంఘం అధ్యక్షుడు చిట్యాల రాజిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన రైతులు, ప్రజాప్రతినిధులు

రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

చీకటిమామిడి గ్రామంలో రైతు సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

బొమ్మలరామారం, జూలై 19 : రైతుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని రైతు వేదికలో మండల రైతు బంధు కో ఆర్డినేటర్ చిమ్ముల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న రైతు వ్యతిరేక మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యానికి మద్దతు ధర చెల్లించడం ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతులకు ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల మోటర్లకు మీటర్లు బిగించాలని ఎంత ఒత్తిడి చేసినా రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం మీటర్ల బిగింపును వ్యతిరేకించిన మొదటి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. మూడు గంటల కరెంటుతో రైతుల పొలాలు ఎలా పండుతాయని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని సూచించారు. తొమ్మిదేండ్లలో దేశంలోనే అత్యధిక వరి ధాన్యం ఎంత ఒత్తిడి చేసినా రాష్ట్ర రైతుల ప్రయోజనాల కోసం మీటర్ల బిగింపును వ్యతిరేకించిన మొదటి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. మూడు గంటల కరెంటుతో రైతులు పండించిన వరి ధాన్యం ఎంత అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఉచిత విద్యుత్ ఎంత అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి గ్రామాల్లోకి వచ్చి మూడు గంటల కరెంట్ ఇస్తామని చెబితే రైతులు తరిమితరిమి కొడతారని హెచ్చరించారు. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అనగా, ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని అనుచిత వ్యాఖ్యలు చేశారని, నాడు రైతుల ఉసురు తగిలి చంద్రబాబు పుట్టగతులు లేకుండా పోయాడని, అదే గతి రేవంత్‌రెడ్డికి పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెలియక రైతులు పొలాల వద్దే నిరీక్షించారని గుర్తుచేశారు.

కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు

మూడు పంటల సర్కారా? మూడు గంటల కాంగ్రెస్సా?

రైతులు ఆలోచన చేయాలి : దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



కొండమల్లేపల్లి : సమావేశానికి హాజరైన రైతులు, నాయకులు

కొండమల్లేపల్లి, జూలై 19 : కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్ల పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మండలంలోని పెండ్లిపాకుల రైతువేదికలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి గ్రామాలోకి వచ్చి మూడు గంటల కరెంట్ ఇస్తామని చెబితే రైతులు తరిమితరిమి కొడతారని హెచ్చరించారు. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అనగా, ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని అనుచిత వ్యాఖ్యలు చేశారని, నాడు రైతుల ఉసురు తగిలి చంద్రబాబు పుట్టగతులు లేకుండా పోయాడని, అదే గతి రేవంత్‌రెడ్డికి పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెలియక రైతులు పొలాల వద్దే నిరీక్షించారని గుర్తుచేశారు. నేడు స్వరాష్ట్రంలో అన్నదాతలకు మంచి రోజులు వచ్చాయన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్‌తో పంటలు సాగు చేసుకుంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను మెచ్చి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే అవార్డులు ప్రకటించిదన్నారు. మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాలా? మూడు పంటలకు కరెంట్ అందించే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా? రైతులు తమ గ్రామాల్లో రచ్చబండ దగ్గర చర్చించి కోవాలని సూచించారు. మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ నాయకులకు తగిన సమయంలో బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నేనావత్ రాంబాబునాయక్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, జడ్పీటీసీ సహకారి పస్నూరి యుగేంధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల యాత్ర అధ్యక్షుడు రమావత్ తులసీరాంనాయక్, మాడ్గుల యాదగిరి, నేనావత్ శంకర్‌నాయక్, రమావత్ మంతూనాయక్, బాలూనాయక్, మధునాయక్, హరికృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకి రేవంత్‌రెడ్డి

ఇప్పటివ్వడే ఆర్థికంగా బలపడుతున్నాం

నాకు ఆరు ఎకరాల భూమి ఉన్నది. గత పాలకుల హయాంలో రోజుకు తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తే సరిపోయేది కాదు. రేవంత్‌రెడ్డి అప్పుడు మూడు గంటల కరెంట్ ఇస్తే చాలనడం ఎంతవరకు సబబు. సీఎంగారి ప్రభుత్వాల హయాంలో ఎప్పుడూ కాలే లేకుండా రైతులకు సార్వత్రికంగా పనిముట్లను అందిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద ఎకరానికి 24 గంటల కరెంటు ఇస్తున్నారు. రైతుబీమా పథకాలు చేశారు. పెరుపులకు మరమత్తులకు కరెంట్ ఇస్తున్నారు. సాయం కింద ఎకరానికి 24 గంటల కరెంటు వాలనుకు వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తుంది. సీఎం కేసీఆర్ మాతో పాటు వ్యవసాయానికి ఇప్పటివ్వడే ఆర్థికంగా మూడు గంటల కరెంటు వాలనుకు దాంతో రైతులంతా బప్పుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు వాలనుకు ఇలాంటి సమయంలో ఇన్న పరిజ్ఞానం ఏపాటిదో తెలుస్తుంది. ఎప్పుడో అప్పుడు పాలు ఆయనకు వ్యవసాయంపై ఇన్న పరిజ్ఞానం ఏపాటిదో తెలుస్తుంది. ఎప్పుడో అప్పుడు రైతులంతా ఆర్ పుష్పమాని అప్పుడు మాట్లాడుతుండ్రు. హెలిపాడు మరమత్తులు లేకుండా పోయినరు. ఎప్పుడో అప్పుడు రైతులంతా లకు సీట్లు పెట్టిస్తున్నారు. హెలిపాడు మరమత్తులు ఇప్పుడొచ్చినట్లు మాట్లాడి రైతుల జీవితాలతో ఆడుకోవద్దు. దర్గాగా బతకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పుడొచ్చినట్లు మాట్లాడి రైతుల జీవితాలతో ఆడుకోవద్దు.

-రమావత్ మంతూనాయక్, రైతు, పిల్యాతండా, కొండమల్లేపల్లి

బీఆర్ఎస్ పాలనలోనే సంతోషంగా రైతులు

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు కరెంట్ కోసం ఎన్నో ఇబ్బందులు పడేవారు. స్వరాష్ట్ర రాష్ట్రం తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ వారు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేస్తున్నది. గత ప్రభుత్వాల హయాంలో రైతులకు కర్నీళ్లు తప్ప బిగిలిందేమీ లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ 9 ఏండ్ల పాలనలో రైతులు పండించిన పంటలతో రాష్ట్రం, సుభిక్షంగా మారింది. సస్యశ్యామలంగా గడిపివున్నారు.

- గండారపు వెంకట్‌బాబు, చింతలపాలెం

చింతలపాలెం : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పాతరేయాలి
రైతు సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

చింతలపాలెం, జూలై 19 : రైతులంటే రేవంత్‌కు కడుపుమంట అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నిందలు మోపుతున్నాయన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో వ్యవసాయానికి తొమ్మిది గంటల కరెంటు కూడా ఇవ్వకుండా రైతుల ఉసురు పోసుకుందన్నారు. ఇలాంటి కాంగ్రెస్ కావాలా. 24 కరెంట్ ఇస్తూ రైతులకు మేలు చేస్తున్న బీఆర్ఎస్ కావాలా? రైతులు ఆలోచించాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రవేపెట్టి విజయవంతంగా అమలుచేస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. వీటిని జీర్ణించుకోలేక టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కరెంటుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వానిది మూడు పంటల నినాదమైతే, కాంగ్రెసోళ్లది మూడు గంటల కరెంటు నినాదమని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అవసరం లేదని, 3 గంటలు మాత్రమే సరిపోతుందని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని పాతాళంలో పాతి పెట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ కొత్తమట్టి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మదిర సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీలు సైదిరెడ్డి, మహత్యం, నాయకులు మైబెల్లి, రామకోటిరెడ్డి, శ్రీనివాస్, గోవిందరెడ్డి, సుబ్బారావు, ఘని, వెంకట్, సుబ్బయ్య, రంగారెడ్డి, వెంకటరంగారెడ్డి, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతలపాలెం : సమావేశానికి హాజరైన రైతులు

రైతుల ఆర్థిక స్థిరత్వానికి ప్రభుత్వం కృషి

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ, జూలై 19 : రైతుల ఆత్మగౌరవంతోపాటు ఆర్థిక స్థిరత్వానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ప్రొద్దుటూరులోని రైతు వేదికలో క్షత్రియ పరిధిలోని ఐదు గ్రామాల రైతులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యలు రైతులను అవమానించడమేనని, కరెంట్ విషయంలో అడ్డగోలుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులకు రైతులు గుణపాఠం చెప్పేరోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. మూడు గంటల కరెంట్‌తో ఎంత పొలం పారుతుందో రేవంత్‌రెడ్డికి తెలుసా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులను ఆగం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమైక్య పాలనలో కరెంట్ లేక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా చితికిపోయారని, ఎరువుల కోసం క్యూలో నిలబడే పరిస్థితి ఉండేదని అన్నారు. 2014 నుంచి స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో వ్యవసాయానికి నాణ్యమైన కరెంట్, రైతుబంధు, రైతుబీమాతోపాటు రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అవస్థలు పడ్డ రైతులు నేడు కేసీఆర్ పాలనలో సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలిచి, మూడు గంటల కరెంట్ ఇస్తామన్న రేవంత్‌రెడ్డికి రైతులు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

నాడు ఎరకం పారలే.. నేడు ఆరెకరాలు పారిస్తున్నా

నాకు 7ఎకరాల భూమి ఉంది. కాంగ్రెస్ పార్టీ హయాంలో 9 గంటల కరెంటు ఇస్తామని చెప్పి 5 గంటలు కుడా నిరంతరాయంగా సరఫరా చేయలేదు. రాత్రిపూట బావుల వద్ద కరెంట్ కోసం నానా ఇబ్బందులు పడ్డాం. నేడే సీఎం కేసీఆర్ నిరంతరం నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తుండడంతో ప్రస్తుతం ఆరెకరాలు సాగు చేస్తున్నా. ఉచిత విద్యుత్ పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాల గురించి రైతులకు వివరిస్తా.

-చిమ్ముల వెంకట్‌రెడ్డి, రైతు, హ్యారారం, బొమ్మలరామారం

24 గంటల కరెంట్‌తో కష్టాలు తీరినయి

రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో రైతులు కష్టాలు తీరిపోయాయి. గతంలో నిర్ణీత వేళలు పాటించకుండా హైటేజ్‌లో, లోటేజ్‌లో సమస్యతో నిత్యం మోటర్లు కాలిపోయి ఆర్థికంగా ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు కరెంట్ సమస్యలు పూర్తిగా తొలిగిపోయినయి. వ్యవసాయంలో కరెంట్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

-జెజ్జెంకి పాపిరెడ్డి, రైతు, బొమ్మలరామారం

రైతుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

3 గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్‌కు రైతుల చేతిలో పరాభవంతప్పదు . సీఎం కేసీఆర్ పాలనలో రైతుల కండ్లల్లో ఆనందం కనిపిస్తున్నది. సమైక్య పాలనలో కరెంట్ కోసం రైతులు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. రాత్రిపూట మోటర్లు పెట్టేందుకు వెళ్లాల్సి వచ్చేది. తెలంగాణలో ఈ తొమ్మిదేండ్లలో మోటర్లు, ట్రాన్స్‌ఫారాలు కాలిన దాఖలాలు లేవు. సీఎం కేసీఆర్ పుణ్యమాని కరెంట్ కోసం పాలం గట్లమీద పడిగాపులు కాసే పనిలేదు. రైతులమంతా దర్జాగా వ్యవసాయం చేస్తున్నాం.

-ఏటెల్లి లాలయ్య, తూర్పుపల్లి, దేవరకొండ రూరల్